# మన్ కీ బాత్

వాల్ 5



# MANN KI BAAT
## VOL.5


**Authors**
Sarda Mohan and Tanushree Banerji

**Illustrations and Cover Art**
Dilip Kadam

**Assistant Artist**
Ravindra Mokate

**Production**
Amar Chitra Katha



**Published by**
Amar Chitra Katha Pvt. Ltd

**TELUGU**

ISBN – 978-81-19596-37-9

Amar Chitra Katha Pvt. Ltd, August 2023



© Ministry of Culture, Govt of India, August 2023
All rights reserved. This book is sold subject to the condition that the publication may not be reproduced, stored in a retrieval system (including but not limited to computers, disks, external drives, electronic or digital devices, e-readers, websites), or transmitted in any form or by any means (including but not limited to cyclostyling, photocopying, docutech or other reprographic reproductions, mechanical, recording, electronic, digital versions) without the prior written permission of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition being imposed on the subsequent purchaser.

You can now get ACK stories as part of your classroom with **ACK Learn**, a unique learning platform that brings these stories to your school with a range of workshops. Find out more at **www.acklearn.com** or write to us at **acklearn@ack-media.com**.



ప్రియమైన పిల్లలారా,

మన దేశం మరియు ఈ గ్రహం యొక్క భవిష్యత్తు మన యువకుల చేతుల్లో ఉంది. మనం ప్రపంచంలో అత్యంత సంతోషకరమైన మరియు అత్యంత సంపన్నమైన దేశం యొక్క స్థానానికి ఎదగగలమా లేదా అనేది మీపై ఆధారపడి ఉంటుంది.

మేము మా వంతు ప్రయత్నం చేసాము, మన ముందు తరాలు తమ వంతు ప్రయత్నం చేసారు. మేము కూడా తప్పులు చేశాం. మీరు మా ప్రయత్నాలు మరియు మా తప్పుల నుండి నేర్చుకొని భారతదేశానికి సరైన మార్గాన్ని రూపొందించాలి. అందుకే జీవితాలను మెరుగుపరచడానికి, సంస్కృతిని కాపాడుకోవడానికి, కోల్పోయిన వాటిని పునరుద్ధరించడానికి మరియు ఆశను తీసుకురావడానికి చాలా కృషి చేసిన మన యువకుల గురించి ఇక్కడ ప్రస్తుతించాలనుకుంటున్నాను.

మన మన్ కీ బాత్ కామిక్ ఐదవ ఎడిషన్‌లో, దాదాపు అంతరించిపోయిన కొంకణ్ కళారూపమైన 'కావి'కి జీవం పోసిన సాగర్ మూలే గురించి మీరు చదువుతారు.

13 ఏళ్ల వయసులో ఎవరెస్ట్ శిఖరాన్ని చేరుకున్న ప్రపంచంలోనే అతి పిన్న వయస్కురాలిగా పూర్ణ మాలావత్ పడిన కష్టాలు మరియు విజయాల గురించి మీరు తెలుసుకుంటారు.

మీరు ఆరేళ్ల వయస్సు నుండి, తన తాతని అనుసరించి, ఔషధ మూలికలు మరియు వైద్యం గురించి ఆయన నుండి నేర్చుకున్న పటాయత్ సాహు గురించి తెలుసుకుంటారు.

ఆసక్తిగా ఉండండి, నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండండి మరియు సవాళ్లను ఎదుర్కొనేందుకు భయపడకండి.

# కంటెంట్స్


| | | |
|---|---|---|
| 1 | సాగర్ నాయక్ మూలే | 3 |
| 2 | పటాయత్ సాహు | 6 |
| 3 | చంద్ర కిషోర్ పాటిల్ | 9 |
| 4 | జతిన్ లలిత్ సింగ్ | 11 |
| 5 | రోహన్ కాలే | 14 |
| 6 | శ్యామ్ సింగ్ మరియు కుంవర్ సింగ్ | 17 |
| 7 | గౌతమ్ దాస్ | 20 |
| 8 | అరుణ్ కృష్ణమూర్తి | 22 |
| 9 | పూర్ణ మాలావత్ | 25 |
| 10 | బిక్రమ్‌జిత్ చక్మా | 28 |
| 11 | మనోజ్ బెంజ్వాల్ | 30 |

# సాగర్ నాయక్ మూలే




* గోవా, కర్ణాటక మరియు మహారాష్ట్ర పశ్చిమ తీరాన ఉన్న ప్రాంతం.


హైదరాబాద్‌లోని ఒక కాలేజీలో ఫైన్ ఆర్ట్స్ చదువుతున్నప్పుడు -
మన దేశంలో చాలా ప్రాచీన కళలు వేగంగా కనుమరుగవుతున్నాయి. వాటిలో కావి కూడా ఒకటి.
పోస్ట్ గ్రాడ్యుయేషన్ తర్వాత, సాగర్ కావి మీద పరిశోధన మొదలు పెట్టారు.
ఎంత అద్భుతంగా ఉన్నాయ్ ఈ డిజైన్స్! వీటిని ఇలా నాలుగు గోడల మధ్య ఉంచితే, జనం వీటిని ఎలా చూస్తారు?
ఎక్కువ మంది కావిని చూడటానికి దాన్ని పేపర్ మీద లేదా కాన్వాస్ మీద రీక్రియేట్ చేయాలని అతనికి అర్థం అయింది.
2020లో, నవరాత్రి పండగకు ముందు -
పండుగ కోవిడ్-19 లాక్‌డౌన్ మధ్యలో వచ్చింది. బహుశా నేను నా కళతో కొంత ఆనందాన్ని పంచగలనేమో.
OCTOBER
కావి కళను సాగర్ పేపర్ మీద క్రియేట్ చేయడం మొదలుపెట్టారు. గోవాకు చెందిన కుళాదేవిస్* దాని అంశం.
వాటిని పెయింట్ చేయడానికి మట్టిని ఉపయోగించడం ద్వారా, నేను ప్రకృతిని మరియు దేవుడిని గౌరవిస్తున్నాను.
తన ఆర్ట్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినప్పుడు, అది చాల ప్రశంసలు అందుకుంది.

*కుల దేవతలు




* అనేక దేశాల మధ్య ఆర్థిక సహకారం కోసం ఫోరమ్

# పటాయత్ సాహు




*ఒరిస్సాలోని ఒక జిల్లా

** ఒడియాలో తాతయ్య అని అర్థం.

ˆసాంప్రదాయ వైద్యుడు




*కలహండి జిల్లాలో సాంప్రదాయ వైద్యుల సముదాయం
^ఒడియాలో నాన్న అని అర్థం




*హీలింగ్ హెర్బ్

^ఎండిన అల్లంతో హెర్బల్ పొడి

# చంద్ర కిషోర్ పాటిల్




* గోదావరి నదికి ఉపనది

^హిందువుల పండుగ

**గాజు పొడితో పూసిన దారం, గాలిపటాలు ఎగురవేయడానికి ఉపయోగిస్తారు




*హిందీలో అన్నయ్య అని అర్థం

^హిందువుల పండుగ

# జతిన్ లలిత్ సింగ్




*ఉత్తర్ ప్రదేశ్‌లోని ఒక జిల్లా
^ హిందీలో అన్నయ్య అని అర్థం


సెంటర్‌ని కట్టేటప్పుడు, జతిన్ ఇంకా అతని ఫ్రెండ్స్ ఒక బుక్ కలెక్షన్ డ్రైవ్ మొదలుపెట్టారు. కొన్ని వారాల తర్వాత -
హిందీ ఇంకా లిటరేచర్ ఇంకా కాంపిటీటివ్ పరీక్షల పుస్తకాలతో కలిపి మన దగ్గర సుమారుగా 100 పుస్తకాలు ఉన్నాయి.
అదిరిపోయే పని చేసారు అందరు! మనం ప్రచారం చేస్తూనే ఉందాం.
నవంబర్ 2020లో -
బన్నా కమ్యూనిటీ లైబ్రరీ మరియు రీసోర్స్ సెంటర్‌కు స్వాగతం. లైబ్రరీని ఉపయోగించడానికి ఎలాంటి ఫీజు అవసరం లేదు, పుస్తకం ఆలస్యంగా తిరిగి ఇచ్చినా కూడా పెనాల్టీ ఉండదు.
Y & RESOURCE CENTRE
అద్భుతం!
వాలంటీర్ల బృందం లైబ్రరీని సందర్శించమని ప్రజలను ప్రోత్సహించడానికి చుట్టుపక్కల చోట్లలో తిరగడం మొదలుపెట్టారు.
పిల్లలు ఇంకా యువకులతో పాటు, ఆడవాళ్ళూ కూడా లైబ్రరీకి రావడం మొదలుపెట్టారు.
నేను నా స్కూల్ డేస్ తర్వాత మళ్ళీ ఒక పుస్తకాన్ని చదవలేదు. ఇక్కడ చాలా పుస్తకాలు ఉన్నాయ్.
ఇక్కడ కలిసి చదువుకోవడానికి మనం అప్పుడప్పుడు కలవచ్చు కూడా.
మార్చ్ 2021లో ప్యాండమిక్ యొక్క రెండవ వేవ్ మొదలయినప్పుడు, జతిన్ ‘రురల్ కోవిడ్ రిలీఫ్ వర్క్’ అనే క్యాంపెయిన్ ప్రవేశపెట్టాడు.
ఈరోజు మేము ఇక్కడికి మీ టెంపరేచర్ ఇంకా ఆక్సిజన్ లెవెల్ చెక్ చేయడానికి వచ్చాము. మీరు ఎలా మీరు?
మా భర్త ఉద్యోగం పోయింది. నెలవారీ సరుకులు ఇంకా మందులు కొనుక్కోవడానికి కూడా ఇబ్బందిగా ఉంది.
మీరు ఒంటరివారు కాదు, మీకోసం ఇక్కడ ఒక కమ్యూనిటీ ఉంది. మేము మీకు రేషన్ కిట్ ఇచ్చి, మీ ఆరోగ్యనికి సంబంధించిన ఖర్చులను కూడా మేమె చూసుకుంటాము.
నేను మీకు రుణపడి ఉంటాను!
జతిన్ మరియు అతని టీమ్ బన్నా మరియు చుట్టుపక్కల గ్రామాలలో 11,000 మందికి పైగా ఫండ్స్ సేకరించి మద్దతును అందించారు. వాళ్ళు గ్రామస్తులకు కోవిడ్ వ్యాక్సినేషన్‌లో కూడా సహాయం చేశారు.


చాలా నెలల తర్వాత, అంతా మామూలుగా మారిన తర్వాత -
ప్యాండమిక్ సమయంలో మీరు చేసిన కృషికి ధన్యవాదాలు. ఇప్పుడు మనం చదవడం మీద ఉన్న ప్రేమని బన్నా బయిటికి కూడా వ్యాప్తి చేయాలి.
పిల్లల్లో చదవాలనే కోరికను పెంపొందించడానికి పాఠశాలల్లో రీడింగ్ వర్క్‌షాప్‌లు ఏర్పాటు చేద్దాం.
జతిన్ ఇంకా తన టీం హర్దోయి జిలా మొత్తం ట్రావెల్ చేసి అక్కడున్న పాఠశాలల్లో వర్క్‌షాప్‌లు ఏర్పాటు చేసారు.
జతిన్ భయ్యా, మీరు మాకు చదివి వినిపించిన పుస్తకాలు చాలా బాగున్నాయి. లైబ్రరీ నుంచి మాకు ఇంకొన్ని పుస్తకాలు దొరుకుతాయా?
మనం ఒక బుక్ క్లబ్ మొదలుపెట్టచ్చా? దాని వల్ల మనం ప్రతి వారం కలిసి, మనకు ఇష్టమైన పుస్తకాల గురించి మాట్లాడొచ్చు .
తప్పకుండా! మేము కూడా సహాయం చేస్తాం.
2022 నాటికి, జతిన్ ఇంకా తన టీమ్ 36 గ్రామాల్లో రీడింగ్ మెటీరియల్ అందించగలిగారు. కమ్యూనిటీ లైబ్రరీలో ఇప్పుడు 3,000లకు పైగా పుస్తకాలు ఉన్నాయి.
జతిన్ కృషిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆయన ప్రోగ్రాం మన్ కీ బాత్‌లో మెచ్చుకున్నారు.
విద్యా రంగంలో చిన్న జ్యోతిని వెలిగించినా, అది సమాజం మొత్తాన్ని చైతన్యవంతం చేస్తుంది. బన్నా గ్రామానికి చెందిన జతిన్ లలిత్ సింగ్ విద్యా జ్యోతిని వెలిగించడంలో నిమగ్నమై ఉన్నారు.
ప్రశంసలతోకృతజ్ఞుడైన జతిన్ సమాజ సంక్షేమం కోసం తన ప్రయత్నాలను రెట్టింపు చేయాలనుకుంటున్నాడు.
మేము ప్రజారోగ్యం మరియు పరిశుభ్రతకు కూడా ప్రాధాన్యత ఇచ్చే ఒక మోడల్ విలేజ్‌గా బన్నాను మార్చడమే నా కల.

# రోహన్ కాలే




*భూగర్భ జలాల స్థాయికి దారితీసే పొడవైన మెట్లతో ఉండే బావులు లేదా చెరువులు

^16వ శతాబ్దంలో పంజాబ్ గవర్నర్


రోహన్ ఇంకొన్ని స్టెప్‌వెల్స్ సందర్శించాడు పైగా వెంటనే మహారాష్ట్రలోని స్టెప్‌వెల్స్ గురించి ఆలోచించడం మొదలుపెట్టాడు.
ఎంతో అద్భుతమైన నిర్మాణాలు. నా స్వంత రాష్ట్రంలో వీటిని నేను చూడలేదంటే నేను నమ్మలేకపోతున్నాను.
ఆ ఆలోచన ఒక ఐడియాగా మారింది, మొత్తానికి 2020లో -
నేను నా ఉద్యోగాన్ని మానేస్తున్నాను.
ఎందుకు? మానేసి ఏం చేస్తావ్?
నేను మహారాష్ట్రలో స్టెప్‌వెల్స్ ను సందర్శిస్తాను.
కొన్ని సామాన్లను తన భుజం మీద వేసుకొని, రోహన్ తన మోటార్‌బైక్ మీద ఒక జిల్లా నుంచి ఇంకో జిల్లాలోని స్టెప్‌వెల్స్ దగ్గరికి వెళ్లడం మొదలుపెట్టాడు....
ఇది చాలా శిథిలావస్థలో ఉంది.
...వెళ్లి వాటిని జాగ్రత్తగా మ్యాప్ మీద ప్లాట్ చేయడం మొదలుపెట్టాడు.
తర్వాతి కొన్ని నెలల్లో, మహారాష్ట్రలోని 400 స్టెప్‌వెల్స్ సందర్శించగలిగాడు.
మహారాష్ట్రలోని దాదాపు 80 శాతం స్టెప్‌వెల్స్ చాలా దారుణమైన స్థితిలో ఉన్నాయి. నేను దాని గురించి ఏదో ఒకటి చేయాలి.
రోహన్ మహారాష్ట్ర స్టెప్‌వెల్ క్యాంపెయిన్ మొదలుపెట్టాడు మరియు కొంతమంది వాలంటీర్లతో కలిసి పని చేయడం మొదలుపెట్టాడు.
మీరు ఈ స్టెప్‌వెల్ క్లీన్ చేయడానికి వచ్చారని విన్నాను. నిజమేనా?
అవును. దీన్ని సుమారుగా 800 సంవత్సరాల ముందు నిర్మించారని మీకు తెలుసా? ఒక్కసారి శుభ్రం చేస్తే, అది మొత్తం పట్టణానికి నీటిని నిల్వ చేయడానికి ఉపయోగించవచ్చు.


మీరు సరైన పని చేస్తున్నారు. మేము కూడా మీతో చేరుతాం.
ఈ స్టెప్‌వెల్స్ దగ్గర దీపాలు వెలిగించి పండుగలు జరుపుకునే మన పాత సంప్రదాయాన్ని కూడా మనం రివైవ్ చేసుకోవాలి.
ఎక్కువ మంది చేరడంతో, ఆ పని వేగంగా సాగింది.
రోహన్ ఈ ప్రాజెక్ట్ మీద ఇప్పటికే లక్షన్నర రూపాయలు ఖర్చు చేసాడు, మరియు మహారాష్ట్రలోని 1,650 స్టెప్‌వెల్స్ ని మ్యాప్ చేయడానికి 14,000 కిలోమీటర్లు ప్రయాణం చేసాడు.
అద్భుతమైన పని చేసావ్ రోహన్.
మ్యాపింగ్ చేయడం సరిపోదు. మరిన్ని స్టెప్‌వెల్స్ రిస్టోర్ చేసి, ఎక్కువమందికి వాటి గురించి తెలియాలి. నా దగ్గర ఒక ఐడియా ఉంది.
మహారాష్ట్రలోని డైరెక్టరేట్ ఆఫ్ టూరిజం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ధనంజయ్ సావల్కర్‌ను రోహన్ సంప్రదించారు.
సార్, దయచేసి మహారాష్ట్ర టూరిజం వెబ్‌సైట్‌లో స్టెప్‌వెల్స్‌పై ఒక సెక్షన్‌ను చేర్చండి. మేము వాటిని రిస్టోర్ చేసాము మరియు వాటి చరిత్ర పర్యాటకులను ఆకర్షిస్తుంది.
హా... మంచి ఆలోచన!
2022లో వరల్డ్ టూరిజం డే రోజు, స్టెప్‌వెల్స్‌పై ఒక సెక్షన్‌ను మహారాష్ట్ర టూరిజం వెబ్‌సైట్‌లో చేర్చారు.
1 మార్చ్ 2022 నాడు, మహాశివరాత్రి పండుగ సమయంలో -
ఎంత అద్భుతంగా ఉంది!
నేను పెట్టిన కృషికి ఫలితం లభిస్తున్నట్టుంది.
160 స్టెప్‌వెల్స్‌ను శుభ్రం చేసి పండుగకు దీపాలతో సిద్ధం చేసారు.
స్టెప్‌వెల్స్‌ను డాక్యుమెంట్ చేయడానికి ఇప్పుడు రోహన్ ఆర్కిటెక్చర్ కాలేజీలతో కలిసి పని చేస్తున్నాడు.
మనకు డ్రోన్ ఫుటేజీ కూడా లభిస్తుంది. అన్ని స్టెప్‌వెల్‌లు రివైవ్ చేయబడ్డాయి, ఇది నీటి సంరక్షణ దిశగా ఒక పెద్ద అడుగు అవుతుంది. కరువులు లేని మహారాష్ట్ర కోసం మనం ఎదురుచూడవచ్చు.

# శ్యామ్ సింగ్ మరియు కుంవర్ సింగ్




*యూ.పీలోని ఆగ్రా జిల్లాలోని ఒక గ్రామం.




*హిందీలో అన్నయ్య అని అర్థం
^గ్రామ పెద్ద

**ఫుట్ పాత్/రోడ్డు ఇటుకలతో కప్పబడి ఉంటుంది
^^ భూగర్భంలో పేరుకుపోయిన నీళ్లు




*దగ్గర్లోని ఒక గ్రామం

# గౌతమ్ దాస్




*త్రిపురాకి రాజధాని



కొన్ని వారాల తర్వాత, దేశం అంతటా లాక్‌డౌన్ ప్రకటించారు.
పని చెయ్యక రెండు వారాలు దాటిపోయింది. దేవుడి దయ వల్ల నా దగ్గర కొన్ని సేవింగ్స్ ఉన్నాయి. లేదంటే నేను బ్రతికి ఉండేవాడిని కాదు.
పాపం, బాబు ఎక్కువ డబ్బు దాచుకోలేదు. నాలుగు రోజులుగా తన పిల్లలు ఏమీ తినలేదు.
గౌతమ్ రాత్రంతా నిద్రపోలేకపోయాడు. తెల్లవారగానే -
నేను దాచుకున్న డబ్బుతో బాబుకి బియ్యం ఇంకా సరుకులు కొనిస్తాను.
కాసేపటికి -
తీసుకో బాబు. ఇప్పుడు ఇవి తీసుకో వచ్చే వారం ఇంకొన్ని సరుకులు తెస్తాను.
నేను మీకు ఎలా థ్యాంక్స్ చెప్పాలి!
గౌతమ్ సంతోషంగా ఇంటికి వెళ్ళాడు. కానీ ఆహారం కొనలేని వేరే కుటుంబాల గురించి ఆలోచించడం మొదలుపెట్టాడు.
వెంటనే ఎక్కువ బియ్యం, పప్పులు కొని ప్యాకెట్లు తయారు చేసి తినడానికి ఏమీలేని వాళ్లందరికీ పంచాడు.
చుట్టుపక్కల ప్రాంతాల్లోని కుటుంబాలన్నింటికీ ఇవి సరిపోతాయి..
ప్యాండమిక్ సమయంలో 160 కుటుంబాలకు ఆహారం అందించడానికి గౌతమ్ తన సేవింగ్స్ నుండి రూ. 8,000 ఖర్చు చేశాడు.
అతని నిస్వార్థ కృషికి, గౌతమ్‌ను అప్పటి ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్ దేబ్ సత్కరించారు, ఆయన కూడా అతనికి సహాయం మరియు మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు.
మన్ కీ బాత్‌లో గౌతమ్ దాస్‌ను ప్రధాన మంత్రి మోదీ కూడా ప్రశంసించారు.

# అరుణ్ కృష్ణమూర్తి



సస్టైనబిలిటీ అంటే ఏంటో ఎవరైనా చెప్తారా?
సస్టైనబిలిటీ అనేది పర్యావరణాన్ని మరియు మన న్యాచురల్ రిసోర్సులను రక్షించే జీవన విధానం.
సరిగ్గా చెప్పావు పారుల్. నేను మీకు అరుణ కృష్ణమూర్తి అనే ఒక వ్యక్తి గురించి చెప్తాను, సస్టైనబుల్ లివింగ్ గురించి ప్రజలను చైతన్యవంతం చేయడానికి తన జీవితాన్ని అర్పించాడు.
తన గ్రాడ్యుయేషన్ అయిన తర్వాత, అరుణ్ కృష్ణమూర్తి హైదరాబాద్‌లో పని చేయడం మొదలుపెట్టాడు.
నువ్వు ఈ టాస్క్ చాలా తొందరగా పూర్తి చేసావ్. గ్రేట్ జాబ్ అరుణ్!
హా! నా పని అయిపోయింది కాబట్టి నేను క్లీన్-అప్ డ్రైవ్‌కి వెళ్ళచ్చు.
అరుణ్ అభిరుచులు వేరే - ఇది అతన్ని ఎన్విరాన్‌మెంటలిస్ట్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (ఈ.ఎఫ్.ఐ)ని మొదలుపెట్టేలా చేసింది.
ENVIRONMENTALIST FOUNDATION OF INDIA
E.F.I.
మన ప్రధాన లక్ష్యం చెరువులు మరియు సరస్సుల వంటి మంచినీటి వనరులను శుభ్రపరచడం మరియు రిస్టోర్ చేయడం.


ఈ.ఎఫ్.ఐలో భాగంగా అరుణ్ మరియు అతని వాలంటీర్ల టీమ్ వేస్ట్ మానేజ్మెంట్ లాంటి అనేక సామర్థ్యాలలో పర్యావరణం కోసం పని చేస్తున్నారు...
ఫుడ్ వేస్ట్ పారవేసేందుకు ఈ గుంతను ఉపయోగించాలి. కొంతకాలం తర్వాత, ఇది మీ మొక్కలకు ఎరువుగా మారుతుంది.
...జంతువుల రక్షణ మరియు రిహ్యాబిలేషన్...
STREET DOG VACCINATION DRIVE
...గ్రామాలు ఎకో-ఫ్రెండ్లీ ఇంకా సస్టెనబుల్ అవ్వడానికి సహాయం చేయడం...
సార్, ఇవి మా ఇంటికి మరింత శుభ్రమైన నీళ్లను తీసుకొస్తుందా?
అవును, ఈ పైపులు వర్షపు నీళ్లను సేకరించడానికి తార్ధ వాటిని ఇంటి అవసరాలకు వాడటానిక్ సహాయం చేస్తాయి.
...ఇంకా వాటర్ బాడీలను శుభ్రం చేసి కాపాడటం.
సరస్సుని శుభ్రం చేసాక దానిలోకి జనం చెత్త వేసే వీలు లేకుండా దాని చుట్టూ మనం ఒక ఫెన్స్ పెట్టబోతున్నాం.
అరుణ్ యొక్క ఆర్గనైజేషన్ 15 రాష్ట్రాల్లో పని చేసి, భారత దేశంలోని ప్రతి రాష్ట్రంలో ఆపరేట్ చేయాలనే లక్ష్యంతో ఉంది.


ఈ.ఎఫ్.ఐ సైక్లేక్స్ మరియు లేక్ సవారీ లాంటి ప్రాజెక్టుల ద్వారా అవగాహనను పెంచడానికి కూడా పనిచేస్తుంది.
సైక్లేక్స్‌లో భాగంగా, మీకు దగ్గర్లో ఉన్న లేక్ దగ్గరికి సైకిల్ మీద వెళ్లి చూడండి.
అక్కడ మా లోకల్ గైడ్ మిమ్మల్ని ఎకొలాజికల్ టూర్ మీద తీసుకెళ్తారు.


వాటర్ బాడీలు ఇంకా వాటిని కాపాడటం ఎందుకు అనేదాని మీద అరుణ్ చాలా డాక్యుమెంటరీ ఫిలిమ్స్ కూడా తీసాడు.
2012లో, చెన్నై లోని కీల్‌కత్తలై సరస్సు రిస్టోరేషన్ కోసం 'రోలెక్స్ అవార్డ్ ఫర్ ఎంటర్‌ప్రైజ్' అందుకున్న అతి పిన్న వయస్కుడు అయ్యాడు అరుణ్. టైమ్ మ్యాగజైన్ 2022లో అతడిని 'నెక్స్ట్ జనరేషన్ లీడర్'గా పేర్కొంది.


2022లో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన రేడియో షో మన్ కీ బాత్‌లో అతని కృషిని ప్రశంసించారు.
శతాబ్దాలుగా, నీటి వనరుల రక్షణ సమాజ స్వభావంలో భాగం.
150కి పైగా చెరువులను, సరస్సులను శుద్ధి చేసే బాధ్యతను అరుణ్ కృష్ణమూర్తి చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు.

# పూరణ మాలావత్




*ట్రైబల్
^తెలంగాణాలోని ఒక గ్రామం

**తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ
^^తెలంగాణాలోని ఒక ఊరు




*ఇండియన్ పోలీస్ సర్వీస్


పూర్ణ ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో శిఖరాలను అధిరోహించింది.
2016లో మౌంట్ కిలిమంజారో...
2017లో మౌంట్ ఎల్బ్రస్...
2019లో మౌంట్ అకాన్కాగువా...
2019లో మౌంట్ కార్స్టెన్జ్ పిరమిడ్...
2019లో మౌంట్ విన్సన్ మాసిఫ్...
చివరగా, 2022లో మౌంట్ దెనాలి, దీంతో 'సెవెన్ సమ్మిట్స్ ఛాలెంజ్' పూర్తయింది.
పూర్ణ అదే సమయంలో TSWREIS నుండి బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీని అభ్యసించింది...
... ఆ తర్వాత వారి గ్లోబల్ అండర్ గ్రాడ్యుయేట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లో భాగంగా మిన్నెసోటా స్టేట్ యూనివర్శిటీకి వెళ్ళింది.
ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు పూర్ణను సత్కరించారు. తను రూ. 25 లక్షలు, ఒక ఇల్లు మరియు 5 ఎకరాల ప్లాట్‌ను ఇతర గౌరవాలతో పొందింది.
పూర్ణ తన సంకల్పం మరియు కృషితో లక్షలాది మందికి స్ఫూర్తిగా నిలిచింది.
మహిళలు అనుకున్నదేదైనా సాధించగలరని నిరూపించేందుకు ఎవరెస్టును అధిరోహించాను.
పూర్ణ చదివిన ప్రభుత్వ పాఠశాలల్లో పెనుమార్పు వచ్చింది. ఒకప్పుడు ఖాళీ తరగతి గదులు ఉండే చోట, అడ్మిషన్ కోసం వెయిటింగ్ లిస్ట్‌లు మొదలయ్యాయి - అది ఎత్తైన పర్వతాన్ని స్కేలింగ్ చేసినంత గొప్ప విజయం.

# బిక్రమ్‌జిత్ చక్మా




*జుజుబీ బెర్రీ

^త్రిపురలోని పెచర్తాల్‌లోని ఒక గ్రామం

** చక్మా భాషలో అంకుల్ అని అర్థం




* తోటలలో లేదా గ్రీన్‌హౌస్‌లలో పూలు, పండ్లు మరియు కూరగాయలను పండించడం

# మనోజ్ బెంజ్వాల్




*నానమ్మ




*హిమాలయాల యొక్క గ్రాస్‌ల్యాండ్స్


మనోజ్ తన మాటకు కట్టుబడి ఉన్నాడు. 2019లో అతను ఉత్తరాఖండ్‌లోని సేవా ఇంటర్నేషనల్ మరియు వారి ప్రోగ్రాం 'ప్రవాహ్'లో చేరాడు.
sewa International
ప్రవహ్‌లో, మేము పర్వతాలను శుభ్రంగా మార్చడానికి అలానే అన్ని పవిత్ర స్థలాలను సంరక్షించడానికి కృషి చేస్తాము. అన్ని ప్రవాహాలు ప్లాస్టిక్ లేకుండా ఉండాలని మేము కోరుకుంటున్నాము. జంతువులు, పక్షులు తిరిగి ఈ ప్రాంతాలకు వచ్చేలా చెట్లను నాటుతున్నాం.
మనోజ్ పనిని చూసి ముగ్ధుడైన రుద్రప్రయాగ జిల్లా మేజిస్ట్రేట్ మయూర్ దీక్షిత్ అతనితో సమావేశమయ్యారు.
మీరు ఇంకా మీ బృందం ఏయే పనులను చేస్తారు?
సార్, కొన్ని గ్రామాల్లో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. మన ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందాలనేది మా కోరిక.
అడ్మినిస్ట్రేషన్ మీకు ఎలా సహాయం చేయగలదు?
స్థానిక పంచాయతీలు, మున్సిపాలిటీలు సపోర్ట్ చేస్తే లక్ష్యాలను చేరుకోవడం సులువవుతుంది. కేదార్‌నాథ్ మార్గాన్ని చెత్త లేకుండా ఎలా ఉంచాలనే దానిపై నాకు చాలా ఐడియాలు ఉన్నాయి.
మీకు మా సపోర్ట్ ఉంటుంది.
మన్ కీ బాత్‌లో అడ్మినిస్ట్రేషన్ సపోర్ట్ మరియు ప్రధాన మంత్రి ప్రోత్సాహంతో మనోజ్ బెంజ్వాల్ తన కలలు సాకారం కావాలని ఎదురు చూస్తున్నాడు.



# మన్ కీ బాత్

## వాల్ 5

రోహన్ కాలే గుజరాత్‌కు పని పర్యటనలో ఉన్నప్పుడు, అతను అక్కడ కొన్ని ప్రసిద్ధ స్టెప్‌వెల్స్ సందర్శించాడు. వాటి సంరక్షణ గురించి ఆలోచించి మహారాష్ట్రలోని స్టెప్‌వెల్స్ కోసం క్లీన్-అప్ మిషన్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నాడు. ఆయన ఆలా చేసిన  చాలా కాలం తర్వాత ఈ స్టెప్‌వెల్‌లను పర్యాటక ప్రయాణాలలో చేర్చారు మరియు పురాతన కాలంలో లాగా వాటి మెట్లపై పండుగలు జరుపుకోవడం మొదలుపెట్టారు.

మన్ కీ బాత్ వాల్యూమ్ 5లో, నాయర్ సర్ తమ పరిసరాలను, తమ దేశాన్ని మరియు ప్రపంచాన్ని మంచి ప్రదేశంగా మార్చడానికి కష్టపడి పనిచేసిన నిజ జీవిత హీరోల కథలను చెబుతూనే ఉన్నారు. గొప్ప సాహసాలు, ధైర్యం మరియు పట్టుదలతో కూడిన కథలు ఇతరులను ముందుకు నడవమని మరియు విలువైనదేదైనా చేయమని ప్రోత్సహిస్తాయి.



₹99

www.amarchitrakatha.com
ISBN 978-81-19596-37-9